మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి : 14 సంచిక :30 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 05-07-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# సామాజిక న్యాయ సమరభేరి



హైదరాబాద్: టీపీసీసీ తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ ప్రారంభమైంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,500 మందికిగా పైగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని జిల్లాల, మండల కమిటీల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. సుమారు సుమారు 40 వేల మంది పైగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సభకు తరలివచ్చారు. కాగా, జై బాపూ- జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు హాజరయ్యారు. ఈ సభలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీల అధ్యక్షులకు భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తున్నారు.

## అ కంటెంట్ చేస్తే జైలుకే..

### కేంద్రం సంచలన నిర్ణయం..



'తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే' వారు దేశంలో ఎక్కువై పోయారు. ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హెూం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి.ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హెూమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందట.

## మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: ఖర్గే



హైదరాబాద్, జులై 04: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ

2 లో

## హాస్పిటల్‌లో పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం..

### ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై ఫీడ్ బ్యాక్ సేకరణ!

సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గురువారం( జులై 03)న సోమాజీగూడలోని యశోద హాస్పిటల్‌లో అడ్మిటయిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలిసి పరామర్శించేందుకు పలువురు పార్టీ నేతలు హాస్పిటల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారితో అధినేత కేసీఆర్ ఇష్టాగోష్టి నిర్వహించారు.రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారితో ఆయన చర్చించారు. రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు, తదితర ప్రజా సమస్యలు, వర్తమాన అంశాలపై పార్టీ నేతలు, ఉద్యమకారులతో నుంచి మాజీ సీఎం కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా ఎరువుల కొరత, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి వంటి అంశాలను పార్టీ నేతలు అధినేత దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.మరోవైపు తనను కలిసేందుకు వచ్చిన పార్టీ నేతలకు కేసీఆర్ తన ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ కీలక



నేతలు పాల్గొన్నారు.అయితే గత రెండ్రోజులుగా నీరసంగా ఉండడంతో తన వ్యక్తిగత వైద్యుడి సలహామేరకు మాజీ సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం సోమాజిగూడలోని యశోదా హాస్పిటల్‌కు వచ్చారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గురువారం రాత్రి 9.30 గంటలకు ఆయన ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. నీరసంగా ఉండడంతో కేసీఆర్ హాస్పిటల్‌కు వచ్చారని.. ప్రస్తుతతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

## ఈడీ విచారణకు అల్లు అరవింద్..

హైదరాబాద్, జులై 4: ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది ఈడీ. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు



2 లో

## వర్ష బీభత్సం.. 63 మంది మృతి..

హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకూ 63 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ మంది గల్లంతయ్యారు. దాదాపు రూ.400 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. జూన్ 20వ తేదీన రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ప్రతీ సంవత్సరం లాగానే ఈ ఏడాదీ భారీ వర్షాలు కురుస్తున్నాయి.వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడం లాంటి ఘటనల్లో.. ఒక్క మండి జిల్లాలోనే ఏకంగా 17మంది చనిపోయారు. కంగారా జిల్లాలో 13మంది, చంబ జిల్లాలో ఆరుగురు, షిమ్లా జిల్లాలో ఐదుగురు మృత్యువాతపడ్డారు. మండిలోని తునగ్, బగ్‌సయేద్ ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం ఒక్క మండి జిల్లాలోనే 40 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది. బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పిరిట్, సిర్‌మౌర్, సోలన్, ఉన్నా జిల్లాల్లోనూ మరణాలు నమోదయ్యాయి.

## సీఎం అభ్యర్థిగా స్టార్ హీరో.



వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీలన్నీ తమ కార్యకలాపాలను వేగవంతం చేశాయి. మరోసారి జెండా పాతాలని డీఎంకే ప్రణాళికలు రచిస్తోంది. దీనికి అనుగుణంగా పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో జోరు పెంచింది. తమ పనితీరుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. మరోసారి గెలవు తమదేనని డీఎంకే నేతలు ధీమాగా ఉన్నారు. మరోవైపు ఎలాగైన అధికార డీఎంకేకు చెక్ పెట్టాలని బీజేపీ-ఏఐఏడీఎంకే ప్లాన్లు వేస్తున్నాయి. అన్నామలైను

2 లో

## ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: ఖర్గే

42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు.ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.

## ఈడీ విచారణకు అల్లు అరవింద్..

రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ. 1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ. 101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ. 100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

## వేముల చిన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ కవిత






**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు వేముల చిన్న పుట్టినరోజు సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కవిత చిన్న కు కేక్ కట్ చేయించి శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోపు సదానంద్, ఉద్యమకారులు సంపత్ రావు, కుమారస్వామి, గుప్తా, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అభ్యర్థిగా స్టార్ హీరో.

అధ్యక్షునిగా తప్పించిన కమలం పార్టీ.. ఇప్పటినుంచే ఎన్నికల్లో గెలుపుపై ఫోకస్ పెట్టింది. ఇక మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో డీఎంకేకు కమల్ మద్ధతు ఇవ్వడంతో.. ఆయనకు అధికార పార్టీ రాజ్యసభ ఆఫర్ చేసింది. ఈ పార్టీల సంగతి ఇలా ఉంటే.. తమిళ దళపతి విజయ్.. తమిళగ వెట్రి కళగం పార్టీతో అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగబోతున్నాడు. అవినీతిని అంతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా విజయ్ పార్టీని స్థాపించారు.అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలలే టైమ్ ఉండడంతో విజయ్ స్పీడ్ పెంచారు. వరుసగా పార్టీ సమావేశాలను నిర్వహిస్తూ.. శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. తాజాగా టీవీకే కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరిగింది. విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 300మందికిపైగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ తీర్మానాలను ఆమోదించారు. అందులో ప్రధానంగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ సీఎం అభ్యర్థిగా విజయ్ బరిలో ఉంటారనే తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఈ ఏడాది అగస్ట్ నుంచి డిసెంబర్ వరకు విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తారని పార్టీ నేతలు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో టీవీకే పార్టీ బీజేపీ లేదా డీఎంకే పార్టీతో ఎలాంటి పొత్తు పెట్టుకోదని విజయ్ క్లారిటీ ఇచ్చారు. తొలుత పొత్తులపై నిర్ణయాన్ని తీసుకునే అధికారం విజయ్‌కే అప్పగిస్తూ కార్యినిర్వాహక కమిటీ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత డీఎంకే, బీజేపీ వంటి పార్టీలతో ఎటువంటి పొత్తు ఉండదని విజయ్ ప్రకటించారు. ఏదిఏమైనా తమిళనాడు సీఎం పోరులో మరో సినీ స్టార్ చేరారు. గతంలో ఎంజీ రామచంద్రన్, జయలలిత, విజయ్‌కాంత్ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. ఇక కమల్ హాసన్ పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. మరి విజయ్ తన పార్టీతో ప్రజలను ఏ మేరకు ఆకట్టుకుంటున్నారన్నది వెయిట్ అండ్ సీ.

# ఖర్గె" సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

## పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలింపు







**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):**
జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జరిగే బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులను సభకు తరలించారు. ఈ సందర్భంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారు.జాతీయ అధ్యక్షులు తొలిసారిగా ఖర్గె రాష్ట్రానికి వచ్చినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# ఘనంగా స్వామి వివేకానంద 123వ వర్ధంతి

- అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో





**ఉప్పల్, జులై 4 ( నమస్తే హైదరాబాద్ ):** స్వామి వివేకానంద 123 వ వర్ధంతి సందర్భంగా స్వామి వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలుకా నగర్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి సంఘ్ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయి. ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని అన్నారు.స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువక్ సంఘ్ ముఖ్య సలహాదారులు ముక్కాల రామకృష్ణ ముదిరాజ్, ఠాకూర్ ఉమేష్ సింగ్, ముక్కాల హరికృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్, చిలువేరు సత్యనారాయణ, విశ్వనాథ్, లక్ష్మణ్, మహేష్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లి ఖార్జున్ ఖర్గే బహిరంగ సభ కు తరలివెళ్లిన హబ్సిగూడ కాంగ్రెస్ శ్రేణులు

### - మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో

**ఉప్పల్, జులై 4 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ గ్రామ, డివిజన్ స్థాయి నేతలతో మల్లి ఖార్జున్ ఖర్గే బహిరంగ సభ కు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళాలు భారీ ఎత్తున తరలివెళ్లడం





జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా) హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ , హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న , హబ్సిగూడ శ్రీ రామ మందిరం చైర్మెన్ చింతలబాబు ,అధిగంగాధర్, సుమన్ నాయక్, సాయి కిరణ్, విశాల్, అసలం, ఇర్ఫాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునికి శు భాకాంక్షలు తెలిపిన నాచారం బిజెపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎన్ .రామచందర్ రావు ని వారి నివాసంలో కలసి నాచారం డివిజన్ కి చెందిన బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. రామచంద్రరావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు ,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బిరాధర్ హన్మంత్,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, నవీన్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, క్రాంతి కుమార్,శ్రీధర్ రెడ్డి, నవీన్ కుమార్ చింటు, పాపి రెడ్డి,మంజులవాణి, అరుణ,కళావతి, పార్వతి,నాచారం డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

## పటేల్ కుంట చెరువును అతి త్వరలో సుందరీకరిస్తాం.

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారంలోని పటేల్ కుంట చెరువును త్వరలోనే సుందరీకరిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.గత కొద్ది రోజులుగా పటేల్ కుంట చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క పెరగడంతో చుట్టుపక్కల ప్రాంత ప్రజలు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ బాబా నగర్, ఎర్రకుంట, రామ్ రెడ్డి నగర్, నాచారం ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే జోనల్ కమిషనర్, ఎంటమాలజీ అడిషనల్ కమిషనర్ పంకజ తో మాట్లాడి చెరువులో పూర్తిగా పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించాల్సిందిగా ఎమ్మెల్యే కోరడం జరిగింది. అందులో భాగంగానే శుక్రవారం టెండరు ప్రక్రియ పూర్తి చేసుకొన్న డ్రోన్ యంత్రానికి ముందుగా పటేల్ కుంట చెరువు వద్ద ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ లు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. డ్రోన్ యంత్రంతో ఏర్బిసైడ్ ద్రావణం పిచికారి పనులు ప్రారంభించడం పిచికారీ చేసిన వెంటనే గుర్రపు డెక్క పూర్తిగా



ఎండిపోతుందని దీనివల్ల దోమల సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. తొందరలోనే పటేల్ కుంట చెరువులోకి వస్తున్న మురుగునీటిని డైవర్షన్ చేయడానికి ఏర్పాటు చేసిన పైప్లైన్ పనులను పూర్తి చేయించి చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని తెలియజేశారు. అలాగే హెచ్ఎంటి నగర్ చెరువు వలె పటేల్ కుంట చెరువు చుట్టూ కూడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేసి వాకింగ్ చేసుకునేందుకు వీలు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరో వారం రోజుల్లో పటేల్ కుంట చెరువులోకి ఎఫ్ టి సి యంత్రాన్ని తీసుకువచ్చి చెరువులోని గుర్రపు డెక్కన్ పూర్తిగా తీపిస్తామని కార్పొరేటర్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, ఎంటమాలజీ ఎస్ ఈ. మాధవరెడ్డి, ఏఈ. ఎంటమాలజీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో ఖర్గే సభకు తరలి వెళ్లిన హబ్సిగూడ కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు నియోజకవర్గం నుండి ఎల్ బి స్టేడియం బయలుదేరిన హబ్సిగూడ డివిజన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్,హబ్సిగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య,వెలుగుట్ట డైరెక్టర్ ప్యాట మురళి, ఎన్జీఆర్ఐ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు, ధర్మ, గంగ,శ్రీరాముల వారి టెంపుల్ డైరెక్టర్ మల్లయ్య,ఇందిరమ్మ టెంపుల్ డైరెక్టర్ సురేష్, చైతన్య, యూత్ కాంగ్రెస్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,సీనియర్ నాయకులు మల్లు నాయక్, దంబి గారి కంకయ్య,కంకయ్య,భాను, భాస్కర్, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ వస్ ప్రెసిడెంట్ హబ్సిగూడ అఖిల్,సీదులు, శ్రీశైలం,చోట,శ్రీకాంత్, నగేష్, గిరి, లక్ష్మి, సంధ్య, ధనలక్ష్మి,రేణుక, యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గం నుండి ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**ఉప్పల్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం నుండి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎల్బీ స్టేడియం లో జరిగిన ఖర్గే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు, కేసి వేణుగోపాల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ ఇంచార్జి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇతర మంత్రులు, టీపీసీసీ సీనియర్ నాయకులు నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ , బొజ్జ రాఘవరెడ్డి , తవిడబోయిన గిరిబాబు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సర్వీ మురళి గౌడ్, ఉప్పల్ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ, వినోద్ ముదిరాజ్, ఏఐవైసీ ఎక్స్ కోఆర్డినేటర్, జలీల్ పాషా ఏ బ్లాక్ మైనారిటీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, గ్రేట్ హైదరాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, బెజ్జం యాదగిరి, రమేష్ గౌడ్, పప్పు గణేష్,నాగేశ్వర్ రెడ్డి , రాజేష్ ,సాయి నితీష్, ఉమేష్, ఉడుత శివ,వినీత్, ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు మను బ్రహ్మ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మధు, అప్పు,విష్ణు,వినయ్,శిమద్రి, మని, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో స్పర్శ దర్శన టోకెన్‌లు!.

శ్రీశైల మల్లన్నను దర్శించుకోవాలనుకునే భక్తులకు ఆలయ అధికారులకు శుభవార్త చెప్పారు. ఇటీవలే స్వామివారి ఉచిత స్పర్శ దర్శనాన్ని పునఃప్రారంభించిన అధికారులు తాజాగా ఈ దర్శనానికి టోకెన్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. శ్రీశైలం మహా క్షేత్రంలో మల్లన్న భక్తుల సౌకర్యార్థం జూలై 1వ తేదీ నుంచి స్పర్శ దర్శనం ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ స్పర్శదర్శనానికి భక్తుల నుంచి అనూహ్య స్పందన రావడంతో పాటు, భక్తుల రద్దీ కూడా భారీ పెరిగింది. ఈ నేపథ్యంలో దీనిపై దృష్టి పెట్టిన ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా టోకెన్ల ద్వారా స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ టోకెన్లను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించినట్టు ఆలయ ఈవో తెలిపారు.శుక్రవారం పరిపాలన భవనంలో అధికారులతో సమావేశం నిర్వహించిన ఈవో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీశైల క్షేత్రంలో సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా స్వామి వారి స్పర్శ దర్శనం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆన్?లైన్? విధానం ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రస్తుతం స్పర్శదర్శనం టికెట్లు, ఆయా ఆర్జితసేవాటికెట్లను పొందినట్లుగానే భక్తులు ఉచిత స్పర్శదర్శనం టోకెన్లను సైతం ఆన్‌లైన్‌లో పొందవచ్చని తెలిపారు. ఈ టోకెన్లను ఎవరైనా దుర్వినియోగం చేస్తే వారిని చట్టపరంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు.

# మల్లికార్జున్ ఖర్గే సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన గ్రామీణ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం %ఢ% భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారు ముఖ్య అతిథిగా హాజరై, రాజ్యాంగ పరిరక్షణపై ప్రేరణాత్మకమైన సందేశం ఇచ్చారు. పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నుండిమాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ అమర్ సింగ్,తోటకూర అజయ్ యాదవ్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపెండ్యాల మాజీ సర్పంచ్ తోట ప్రవంతి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

## మాజీ సర్పంచ్ తోట ప్రవంతి అకాల మరణం బాధాకరం.



**ధర్మసాగర్ జూలై 4 (నమస్తే హైదరాబాద్ )** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట ప్రవంతి అనారోగ్యంతో మృతి చెందగా శ్రవరం వారి అంత్యక్రియల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని స్వయంగా పాడె మోసారు. ప్రతి నిత్యం గ్రామానికి, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఉండే తోట ప్రవంతి అకాల మరణం తీరని లోటని అన్నారు. గ్రామ సర్పంచ్ గా పెద్దపెండ్యాల గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలియజేశారు. మృతురాలి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే నాబలం.. నా బలగం'

వనపర్తి టౌన్, జూలై 4 పార్టీకి పట్టుగొమ్మలైన కార్యకర్తలే నాబలం.. నాబలగం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అ న్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ని ర్వహిస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమ్మేళన సభకు కార్యకర్తలు, నాయకులతో పాటు ప్రత్యే కంగా ఏర్పాటు చేసుకున్న ఆర్టీసీ బస్సుల్లో బ యలుదేరి వెళ్లారు. బస్సులను జెండా ఊపి ప్రా రంభించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలేనని, అలాంటి కార్యకర్తలతో జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమ్మేళన సభ ఏ ర్పాటు చేయడం పార్టీకి ఎంతో ముఖ్యమన్నారు. బండారు శ్రీనివాస్‌గౌడ్, సతీష్, రమేష్, బ్రహ్మం చారి తదితరులు హైదరాబాద్ వెళ్లిన వారిలో ఉన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయం నుంచి జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్ర సాద్, చీర్ల జనార్దన్, కిరణ్‌కుమార్ తదితరులు హైదరాబాద్ వెళ్లారు.

# జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి నూతన కమిటీ

**హైదరాబాద్, జూలై 4 ( నమస్తే హైదరాబాద్ ):** జిహెచ్ఎంసి అవుట్ సోర్సింగ్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ జన సమితి అనుబంధ కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రాన్స్పోర్ట్ జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జహీర్ ను, అధ్యక్షుడిగా కే బాలరాజును ప్రధాన కార్యదర్శిగా జగదీష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో కార్మికులందరూ సామాజిక బాధ్యతను కుటుంబ బాధ్యతగా స్వీకరిస్తున్నారని, వారి పనికి సరైన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జిహెచ్ఎంసి లో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి మన యూనియన్ పని చేయాలని సూచించారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ రానున్న కాలంలో నగరవ్యాప్తంగా యూనియన్ బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తామని హామీ ఇచ్చారు. జన సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను ఇప్పించడంలో కోదండరాం సార్ కృషి చేశారని కొనియాడారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించామని మరికొన్ని సమస్యలను కోదండరాం సార్ సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీకి ఉపాధ్యక్షులుగా బి యాదగిరి సయ్యద్ ఫయాజ్ జెడి కుమార్ బి రాజు భూపతి బి అశోక్లను ఎన్నుకోగా అడిషనల్ సెక్రటరీగా టీ మురళి ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్ కృష్ణ కోశాధికారిగా భగవతి రెడ్డిలను మహిళా సెక్రటరీగా వరలక్ష్మి లను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులను వివిధ జోన్ అధ్యక్షులను నూతనంగా ఎన్నుకున్నారు.

# సమాచార (ఆర్.టి.ఐ)కమిషనర్ అయోధ్య రెడ్డికి జర్నలిస్టుల అభినందనలు

## ఘనంగా సత్కరించిన టియుడబ్ల్యూ జెబిహెచ్ .143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ యూనియన్ ప్రతినిధులు



**మేడ్చల్ జిల్లా, కాప్రా (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్ గా నియమితులైన యాదాద్రి జిల్లా వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యుజే) హెచ్ 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం జిహెచ్ఎంసి కాప్రా లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుల బృందం అయోధ్య రెడ్డితో భేటీ అయ్యారు ఈ సందర్భంగా గతంలో ఉప్పల్ మేడిపల్లి మండలాలకు సంబంధించిన జర్నలిస్టులకు కాచవాని సింగారంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఈ విషయంలో జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూడాలంటూ అయోధ్య రెడ్డిని జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కోరారు. . ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల గ్రామంలో సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి గత మూడు దశాబ్దాలు గా ఉత్తమ జర్నలిస్టుగా రాణించడమే కాకుండా,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఆర్వో గా ప్రభుత్వానికి మీడియా వారధిగా అత్యుత్తమ సేవలు అందించి ఎంతో ప్రశంసలు పొంది తెలంగాణ రాష్ట్ర (ఆర్.టి.ఐ)సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జెబిహెచ్ . 143 మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాల్ రాజుగౌడ్ , మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విల్సన్, గడ్డమీది గిరి గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్, యూనియన్ ప్రతినిధులు నరేష్, శ్రీనివాస్, కృష్ణ, కుమార్, కృష్ణ యాదవ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడిశాల సోమయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి,ఆర్ నవీన్, జిఎం కిషోర్, ఎస్ రఘు, షామిర్ పేట్ ప్రెస్ క్లబ్ నాయకులు పాషికంటి హరిబాబు నేత, రాము, ఎండి మజీద్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలు

## కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పల్ల సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రా%శీ%రెడ్డి మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ,బస్వ మల్లేష్ నాయకులతో కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు పల్ల సుందర్ రం రెడ్డి






మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం నాయకులతో కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ అంటేనే ఒక కుటుంబమని ఆ కుటుంబంలో అందరూ కలిసి పనిచేయడం చాలా సంతోషకరమన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దిన నాయకుడు. పేద ప్రజల పక్షాన నిలబడే నాయకుడు దయన్న అని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడే వాళ్లకు దయన్న తోడు ఉంటాడని పల్ల సుందర్ రా%శీ% రెడ్డి అన్నారు. పేద ప్రజల కోసం మనసున్న నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు కామ్రేడ్ వడ్లకొండ చిన్న అంజన్న



## అంజన్న ఆశయాలు కొనసాగిస్తాం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



దేవరప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పోరాటాల యోధుడు కామ్రేడ్ వడ్లకొండ చిన్న అంజయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు.
ఈ సందర్భంగా,సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ ఇంటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినది. జిల్లా కార్యదర్శి అంజన్న భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.
అమరవీరుల పాటతో అంజన్నకు జోహార్లు అర్పించిన అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ గీత కార్మిక కుటుంబంలో జన్మించిన అంజయ్య కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఆకర్షితులై సుమారు 40 సంవత్సరాలు సిపిఎం ప్రజా ఉద్యమాలు ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేసి రైతులకు కూలీలకు వృత్తి దారులకుదారుల హక్కుల కోసం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ ప్రాంతంలో అత్తిపోతల పథకం ద్వారా
సాగునీరు అందించాలని జరిగిన ఉద్యమాల్లో దేవరప్పుల ప్రాంతంలో ముఖ్యమైన పాత్ర పోషించడం జరిగింది. ముడి వరంగల్ కల్లుగీత కార్మిక సంఘ నాయకుడుగా జనగామ డివిజన్ నాయకుడిగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా జనగామ పార్టీ ఉద్యమ నిర్మాత మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఏసి రెడ్డి గారి కమిటీలో ఉండి పనిచేయడం జరిగింది.
సిపిఎం పార్టీని విడాలని
నక్సలైట్లు దాడి చేసి కొట్టిన నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు సిపిఎం ఎర్రజెండా మోస్తూ పనిచేయడం జరిగిందని
అన్నారు. కుటుంబానికి
కంటే పార్టీకి ఎక్కువ సమయం ఇచ్చి ప్రజల సమస్యలకు పనిచేసిన అలుపు ఎరుగని పోరాట నాయకుడు కామ్రేడ్ అంజన్న అంజన్న ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి నాయకులు పయ్యావుల బిక్షపతి చింతల యాదవ రెడ్డి
కాసర్ల మాధవరెడ్డి పిట్టల కుమార్ సమ్మిరెడ్డి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు సిపిఐ జిల్లా నాయకులు చొప్పరిసోమయ్య వివిధ పార్టీల నాయకుల సంతాపం తెలిపిన పల్ల సుందర్ రా%శీ%రెడ్డి,మాజీ సర్పంచ్ మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి,కొత్త రామ్ రెడ్డి,హరినాథ్,ఎక్స్ సర్పంచ్ నర్సిరెడ్డి,ఇప్పపృద్వి, గణేష్,సురేష్,మహాజన్,మేకపోతుల అంజనేయులు, కోతి ప్రవీణ్,మేడ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కుర్తి శివారులో కేటాయించిన సైనిక్ స్కూల్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి.




ధర్మసాగర్ జూలై 4 (నమస్తే హైదరాబాద్ )పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని తక్షణ విద్యాశాఖకు మంత్రి కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ అన్నారు శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మూడవ మండల మహాసభ బీ. హేమంత్ అధ్యక్షతన ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరై మాట్లాడుతూ గతంలో ధర్మసాగర్ ఎల్కుర్తి శివారులో సర్వేనెంబర్ 160 గల భూమిలో సైనిక్ స్కూల్ ను ప్రతిపాదిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపోజల్ ఇచ్చి 50 ఎకరాల భూమిని రెవేన్యూ డిపార్ట్మెంట్ సర్వే చేసి క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్రపోజల్స్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మసాగర్ మండలం ఏలుకుర్తి శివార్లో ఏర్పాటు చేయాల్సిన సైనిక్ స్కూల్ ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో కి తరలిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం , లోకల్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు చొరవ తీసుకొని సైనిక్ స్కూల్ ని ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి శివారులో సైనిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.
అదేవిధంగా....
సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం వచ్చిన తరుణంలో సంక్షేమ హాస్టల్లో కిటికీలకు జాలిలు, హాస్టళ్లకు కాంపౌండ్ వాల్, తదితర సమస్యలు ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చిన సందర్భంలో వర్షపు నీరుకు పాత హాస్టల్ భవనాలు గోడలు కూలి అతి పెద్ద ప్రమాదం పొంచి ఉందని , శిథిలవస్థలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని, ఎస్సీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో, కేజీబీవీ, ఎం జె పి, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లావ్యాప్తంగా సమయపాలన పాటించని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలన్నారు.
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురై విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ ని, అటెండర్స్ ని, రిక్రూట్ చేయాలని కనీస మౌలిక సదుపాయాలు లేని పాఠశాలలో సమస్యలు గుర్తించి సదుపాయాలు కల్పించాలని, వర్షాకాలంలో పాఠశాలలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు, ఈగలు, పాములతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయని వాటి శుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని.. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వీటిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జన ధ్యేయంగా జిల్లా కేంద్రంలో విరజిల్లుతున్నాయని,వీటిని ప్రభుత్వం నియంత్రించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.
తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి మంత్రిని కేటాయించాలని , వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు, ధర్మసాగర్ మండల కార్యదర్శి, శ్రీపతి వినయ్, మండల నాయకులు వై రితీష్, ఎం ఈశ్వర్, సిహెచ్ సాత్విక్, ఏ సంతోష్ నంద, కే. అభినయ్. డి. విశాల్, ఎండి. మహేష్, కే అజయ్, జి సాహిత్. టి అరవింద్, ఎస్ సాయి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అపత్కాలంలో నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ అండ ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.హఫీజ్ పేట్ డివిజన్ సాయి నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ జాఫర్ వైద్య చికిత్స కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల .50 వేల విలువైన ఎల్ఓసి ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంజూరు చేయించారు.ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాఫర్ కు ఎల్ఓసి అనుమతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీకి జాఫర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్ ,హరి కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బసవతారక నగర్ వాసులకు అండగా ఉంటా : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్లో గౌలిదొడ్డి బసవతారక నగర్లోని సర్వే నెం. 36, 37 లోని ప్రభుత్వ భూమిపై గత 30 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాలతో గుడిసెలు తొలగించిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే స్పందించారు. స్థానికంగా కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం బాధితులతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, వారి సమస్యలను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ , ,బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్త బందారపు నర్సయ్య ,బిసి జెఏసి నాయకులు తిరమని నాగరాజు , స్థానిక బిసి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

కళ్యాణ్నగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని రామగుండం ఎంవీఐ సంతోష్రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం అన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను దర్శించుకోవడానికి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నేతృత్వంలో ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటు చేసి ఏసీ, నాన్ ఏసీ బస్సులను నడప డం హర్షనీయమన్నారు. ఆషాఢమాసం సంద ర్భంగా గోదావరిఖని బస్టాండ్ నుంచి భక్తుల కోసం యాత్ర ప్యాకేజీల వాల్ పోస్టర్లను ఆవి ష్కరించారు. ఈ నెల 8న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, జోగులాంబకు రాజ ధాని ఏసీ సర్వీస్, పెద్దలకు రూ.5900, పిల్లలకు రూ.4900గా పేర్కొన్నారు. ఈనెల 14న శ్రీశైలం, యాగంటి, అహోబిలంకు సూపర్ లగ్జరీ సర్వీస్ నడుపుతామని, పెద్దల కు రూ.3,300, పిల్లలకు రూ.2500 చార్జీగా పేర్కొన్నారు. 21న వర్గల్, చిలుకూరి బాలాజీ, ముంచింతల్కు సూపర్ లగ్జరీ బస్సు వెళుతుందని, పెద్దలకు రూ.1430, పిల్లలకు రూ.1150 చార్జి, 27న అన్నవరం, సింహాచలం, అమరావతి, మం గళగిరి, విజయవాడకు సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశామని, పెద్దలకు రూ.3470, పిల్లల కు రూ.2700చార్జీగా నిర్ణయించినట్టు డీఎం తెలిపారు. యాత్రలే కాకుండా 30 మందికన్నా ఎక్కువ ఉంటే కోరిన చోటికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్న ట్టు వారు తెలిపారు. వివరాలకు 7013504982, 7989847927, 7382847596సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించాలి.. ఆర్టీవో లక్ష్మి




**నమస్తే హైదరాబాద్ :** ,ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో కమోటార్ వాహనముల తనిఖీ అధికారి జె. అనిల్ కుమార్ స్కూల్, కాలేజీ బస్సులు పై స్పెషల్ డ్రైవ్స్ కార్యక్రమము శుక్రవారం జరిగి%శీ%ది. నిబంధనలను అతిక్రమించి నడుపుచున్న 3 బస్సులకు జరిమానాలను విదించుట జరిగి%శీ%దిని తెలియచేశారు. ప్రతి స్కూల్ , కాలేజీ యాజమాన్యాల వారు బస్సులకు ట్యాక్స్ లు విధిగా చెల్లిచవలేనని మరియు పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ ధ్రువపత్రాలు చెల్లుబాటులో ఉండేవిధంగా చూసుకోవలేనని అనుభవం కలిగియున్న డ్రైవర్స్ లను మాత్రమే వాహనములు నడుపవలెనని, ప్రతి బస్సులో అటెండెంట్ త ఉండవలెనని తెలియచేశారు.



**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురంలో జల మిషన్ తాగునీటి పథకాన్ని ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలోని కందుకూర్ నందు కీ శే . వంగవీటి మోహన్ రంగా 78 వ జయంతి వేడుకలు జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్ , ఆకుపాటి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు



## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పెద్దపల్లిటౌన్, జూలై 4 తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని ఆటో డ్రైవర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిం చారని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు 12 వేల రూపాయల ఆర్థిక సహా యం, ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటివి హామీ ఇచ్చారన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ రాగం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా నూతనంగా పైపులైన్ల నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవర్మ జలమండలి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతున్నారు. దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డు మెంబర్



శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, లింగారెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు శేఖర్, కొందండ రామ్, కుమార్, కొండల్ రెడ్డి, నయీమ్, అష్రఫ్, నరసింహ, కొండల్ రావు, మహిళలు లక్ష్మి, కుమారి స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండలంలోని గత పది రోజుల నుండి ఇందిరమ్మ ఇండ్లు కోసం ఇష్టరాజంగా ఇసుక నడుస్తుందని రైతులు మండిపడుతున్నారు. ఎమ్మార్వో ఆఫీస్ కు ఆర్డిఓ వచ్చిన సందర్భంగా. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా. పల్ల సుందర్ రా%శీ% రెడ్డి మాట్లాడుతూ,దేవరుప్పుల మండలం నుండి పక్క మండలాలకు ఇందిరమ్మ ఇండ్లు పేరట ఇసుక వెళ్తుందని. దేవరుప్పుల మండలంలో ఉన్న ఇసుక ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే వెళ్లాలని. అదికూడా ఊరికి మూడు టాక్టర్లు చొప్పున వెళ్లాలని అది కూడా పర్మిషన్ తీసుకొని పోవాలని ఆర్డీవోకు విన్నవించుకున్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్డీవో మాట్లాడుతూ. పర్మిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ ఇసుక నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, వంగ అర్జున్, జోగు సోమ నరసయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ నరసింహులు, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ 2025 జిల్లా ఎస్పీ ఆఫీసు నందు ముగింపు కార్యక్రమం విజయవంత....





జోనల్ డ్యూటీ మీట్ 2025 క్లోజింగ్ ప్రోగ్రామ్ కి ముఖ్యఅతిథిగా వచ్చిన డిఐజి ఎల్ ఎస్ చౌహాన్.

**నమస్తే హైదరాబాద్ :** –ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎస్పీలు వారి సిబ్బందితో పాటు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోగులాంబ జోన్ – 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ . ఈ మీట్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ ప్రత్యేక పోలీసు విధుల నైపుణ్యాలను ప్రదర్శించారు ఈ మీట్‌లో వివిధ కేటగిరీలలో ఉన్న పోటీలు నిర్వహించబడినాయి అందులో ముఖ్యంగా. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రెట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్. యాంటి సబొటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సంద్భంగా డీఐజీ మాట్లాడుతూ, ఈ డ్యూటీ మీట్ ఉద్దేశం పోలీసు అధికారుల మరియు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మరియు సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ ఉపయోగపడుతుందని అలాగే ఒక క్రిమినల్ ను చట్టం నుండి తప్పించుకోకుండా ఉపయోగపడుతుందని అన్నారు ఈ మీట్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ వారికి స్ఫూర్తిని నింపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో గెలుపొందిన వారిని స్టేట్ మీట్ లో ప్రతిభ కనబరిచిన వారు నేషనల్ మీట్ కి పంపడం జరుగుతుంది అని అన్నారు. ఇక్కడ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. డ్యూటీ మీట్లో నాగర్ కర్నూల్ జిల్లా అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ , మహబూబ్నగర్ ఎస్పీ డి జానకి ఐపీఎస్ , నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ , వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ ఐపీఎస్ , అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వరరావు , ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, అదనపు ఎస్పీ నాగర్ కర్నూల్ రామేశ్వర్, ఏఆర్ అదనపు ఎస్పీ నారాయణపేట రియాజ్ ఉల్ హక్, డిఎస్పిలు , నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ , నాగర్ కర్నూల్ డి సి ఆర్ బి డి ఎస్ పి సత్యనారాయణ , అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి. నాగర్ కర్నూల్ ఎస్ బి సి ఐ కనకయ్య , నాగర్ కర్నూల్ డి సి ఆర్ బి సి ఐ ఉపేందర్. మరియు వివిధ జిల్లాలకు చెందిన 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముటుకూరు గ్రామం నందు జులై 7వ తేదిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా దిమ్మె ఆవిష్కరణ.





నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామం నందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 7వ తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముటుకూరు గ్రామం నందు ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె ఆవిష్కరణ, గ్రామంలోని మాదిగ పెద్దలు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా ముటుకూరు గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకోవడం జరిగినది,గ్రామ అధ్యక్షుడిగా మాచర్ల సురేష్,ఉపాధ్యక్షుడిగా మాచర్ల సుదీర్,మాదిగ కాలనీ పెద్దలు,సంఘ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల బుజ్జి,పులిమెల అన్నారావు,మాచర్ల దేవదానం,మాచర్ల మైఖేల్,పులిమేల మరియదాసు,మాచర్ల సురేష్,మాచర్ల ఆంధ్రయ్య, మాచర్ల అఖిల్,విద్య కమిటీ చైర్మన్ మాచర్ల రవీంద్ర బాబు,అందుగుల పుల్లయ్య,కుక్కమూడి యల్లమంద,మాచర్ల మరియబాబు,మాచర్ల రోశయ్య,పులిమెల అన్నారావు,మాచర్ల లూకయ్య,మాచర్ల పున్నారావు,మాచర్ల పేరయ్య,మరియు కాలనీ పెద్దలు,సంఘ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య కాంస్య విగ్రహానికి ఘన నివాళి...



నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీ శే కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా హైద్రారాబాద్ రవీంద్ర భారతీ సమీపములో కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేవీపీ రామచంద్రరావు విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బండ్ల బాబు పాల్గొనడం జరిగింది.

# మానవత్వాన్ని చాటుకున్న బేతని కాలనీ స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్.



నమస్తే హైదరాబాద్ : బాపట్ల బేతనీ కాలనీకి చెందిన పాస్టర్ బెంజిమెన్ కుమారుడు నాని,(విలియం కేరి) చెన్నై హాస్పిటల్ నందు చికిత్స కొరకు తన ఆరోగ్య వైద్య ఖర్చుల నిమిత్తం బాపట్ల బేతనీ కాలనీ, స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్ మరియు పెద్దలు, ప్రెసిడెంట్ ఆర్.వెస్లీ, సెక్రటరీ ఎన్. రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం. రవికుమార్, జాయింట్ సెక్రెటరీ డి. దేవ ప్రసాద్, టీ. సుదీర్, టీ.ఆనంద్, కమిటీ అడ్వైజర్ బి. కమల్ కుమార్, ఆధ్వర్యంలో, చెన్నై హాస్పిటల్ కి వెళ్లి. 27.000 వేల రూపాయలు పాస్టర్ బెంజిమెన్, తన భార్య కి అందజేయడం జరిగింది, ప్రెసిడెంట్ వెస్లీ మాట్లాడుతూ ఆపత్కాలంలో ఆదుకోవడంలో మా స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్ ఎప్పుడూ ముందుంటారని అన్నారు. తదుపరి పాస్టర్ బెంజిమెన్ మాట్లాడుతూ కంట తడిపెట్టి మన బేతనీ కాలనీ స్ప్రింగ్స్ ఆఫ్ లైఫ్ యూత్ అందరికీ వందనాలు మీరు నబిడ్డ బాగుండాలి అని అందరి సహాయ సహకారాలు అందించడమే కాకుండా మీరు అందరూ నాని ఆరోగ్యం కొరకు ప్రార్థించారు మీ అందరికీ నా హృదయపూర్వక వందనములు అని తెలిపారు...

# గుత్తి, పామిడి ఎస్సీ, ఎస్టీ, ఇంటర్, డిగ్రీ, విద్యార్థులకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలి



నమస్తే హైదరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ ఆవరణలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ గుత్తి, పామిడి, పట్టణంలో చదువుతున్నా ఎస్టీ, ఎస్సీ, ఇంటర్, డిగ్రీ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో భోజనానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలు నుండి వచ్చే విద్యార్థులకు, బస్ పాస్ భోజనం ఖర్చులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇవ్వలేని పరిస్థితి ఉందని కూలీ పనులు వల్ల వచ్చేఆదాయంత కుంటుంబాలను పోషించుకోలేక పిల్లలను చదివించు కోలేక తీవ్ర కష్టాలు పడుతున్నారని కొంత మంది విద్యార్థి, విద్యార్థులు, కళాశాలు మానేసి కూలీపనులకు వెళ్ళుచున్నారని విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని కూటమి ప్రభుత్వం వెంటనే గుత్తి, పామిడి, పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, ఇంటర్, డిగ్రీ, విద్యార్థులకు, హాస్టల్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో గోపినాథ్ , మంజునాథ్ ,బాషా ,అశోక్ ,భాస్కర్ రెడ్డి ,రమేష్ ,రాజు ,మణికంఠ ,చంటి ,బాబు ,వంశీ పాల్లోన్నారు...

# పచ్చావ చిన్న పేరయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన ఇరిగినేని, దారపనేని



నమస్తే హైదరాబాద్ : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చవ చిన్న పేరయ్య భౌతిక కాయానికి ఇరిగినేని తిరుపతి నాయుడు కుమారులు రాజేంద్రప్రసాద్, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. పీసీ పల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గడ్డం బాలసుబ్బయ్య,, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, మన్నం వెంకటస్వామి, మోపాడు గ్రామ టిడిపి నాయకులు, ప్రముఖ బిల్డర్ దారపనేని సుబ్బారావు, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహ యాదవ్, దేవరపు శ్రీహరి, దేవరపు దాల్ మాలాద్రి, యార సింగ్ రాయుడు, మట్లే రాహుల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సప్పిడి రామయ్య, దారపనేని వారి కుటుంబ సభ్యులు, పచ్చావా వారి కుటుంబ సభ్యులు,మహంకాలి వారి కుటుంబ సభ్యులు, మోపాడు గ్రామస్తులు, భారీ సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# అమరావతి మండల డిప్యూటీ తాసిల్దారుగా రాజా



నమస్తే హైదరాబాద్ : : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండల డిప్యూటీ తాసిల్దారుగా ఎం.రాజా బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా రెవిన్యూ సేవలు అందిస్తామని తెలిపారు గతంలో అమరావతిలో పనిచేసి డిప్యూటీ తాసిల్దారిగా దాచేపల్లి వెళ్లి మరల తిరిగి బదిలీల్లో భాగంగా అమరావతికి వచ్చారు

# ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి జన్మదిన వేడుకలు



నమస్తే హైదరాబాద్ :✓ బ్రహ్మం,ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవ0 సందర్భంగా కోవూరు రోడ్ లోని స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో తెదేపా నాయకులు సోమినేని రవీంద్ర సహకారంతో 60 మంది విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ముందుగా కేక్ కట్ చేశారు .కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టెలికం బోర్డు డైరెక్టర్ గుర్రం మాల్యాద్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి జన్మదినోత్సవ0 సందర్భంగా తెలుగుదేశం పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్త కూడా ప్రజలకు ఇతోధికంగా సేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పి. కోటేశ్వరరావు, ఎం. నర్సింగ రావు, సిహెచ్ ప్రసాద్ ,మాదాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



# ఫిష్ వెంకట్ చికిత్సకు ప్రభాస్ ఆర్థిక సాయం

100కు పైగా సినిమాల్లో నటించి తెలుగు ఆడియెన్స్ ను నవ్వించిన ఫిష్ వెంకట్ ఇప్పుడు దీన స్థితిలో ఉన్నాడు. తీవ్ర అనారోగ్యంతో బోడుప్పల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. రెండూ కిడ్నీలు చెడిపోవడంతో వెంటి లేటర్ పై అతనికి చికిత్స అందిస్తున్నారు వైద్యులు. అసలే ఆర్థిక సమస్యలు దీనికి తోడు ఫిష్ వెంకట్ ఆస్పత్రి పాలు కావడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఫిష్ వెంకట్ కు ఆపరేషన్ చేసి కనీసం ఒక కిడ్నీ అయినా అమర్చాలని డాక్టర్లు చెబుతున్నారు. అతను బతకాలంటే ఇదొక్కటే మార్గమని తేల్చి చెప్పారు. అయితే ఇందుకు కనీసం రూ. 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఫిష్ వెంకట్ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తమ వద్ద అంత డబ్బు లేదని, సినీ ప్రముఖులు, దాతలు ఎవరైనా స్పందించి తమకు సాయం చేయాలని ఫిష్ వెంకట్ భార్య, కుమార్తె స్రవంతి కోరుతున్నారు. అయితే ఇదే సమయంలో ఫిష్ వెంకట్ కు ప్రభాస్ టీమ్ నుంచి ఫోన్ వచ్చిందని ప్రచారం జరుగుతోంది. ఫిష్ వెంకట్ చికిత్సకు అవసరమయ్యే రూ. 50 లక్షలను ఏర్పాటు చేస్తామని ప్రభాస్ అసిస్టెంట్ హామీ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని ఫిష్ వెంకట్ కూతురు స్రవంతినే చెప్పిందంటూ కొన్ని కథనాలు కూడా పుట్టుకొచ్చాయి. అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదు. ప్రభాస్ టీమ్ సాయం చేసినట్లు వస్తోన్న కథనాలపై ఫిష్ వెంకట్ భార్యను సంప్రదించగా తమకు ఎవరి దగ్గరి నుంచి ఎలాంటి ఫోన్ రాలేదని క్లారిటీ ఇచ్చారు. తన భర్త ఆరోగ్య పరిస్థితి అసలు బాగోలేదని కన్నీరుమున్నీరైంది. అంటే ఫిష్ వెంకట్ చికిత్సకు ప్రభాస్ టీమ్ హెల్ప్ చేస్తోందన్నది జస్ట్ రూమర్ మాత్రమే అని తేలిపోయింది.కాగా ఫిష్ వెంకట్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ ఇలా చెప్పుకొచ్చారు.. ‘ వెంకట్ పరిస్థితి ఇప్పుడు మరింత క్షీణించింది. ఇప్పుడు అవయవ మార్పిడి చేస్తే ఆయన మళ్లీ మామూలు మనిషి కావొచ్చు. ప్రస్తుతం ఆయనను బతికించుకునేందుకు ఇదొక్కటే మార్గం. ప్రస్తుతం డయాలసిస్ చేస్తే ఫిష్ వెంకట్ పరిస్థితి మెరుగవచ్చు%ొ% కానీ మళ్లీ సిక్ అవ్వడంఖాయం. పైగా ఆయన ఎక్కువగా స్పృహలో ఉండటం లేదు. ఒక్క డయాలసిస్ చేసినప్పుడు మాత్రమే ఆయన కాస్త మెరుగ్గా కనిపిస్తున్నారు వీలైనంత త్వరలో ఆయనకు కిడ్నీను మారిస్తే బ్రతికే అవకాశం ఉంది’ అని అన్నారు.





# మామిడి ప్రియులకు అలర్ట్.....

## ఇలా నిల్వ చేశారంటే రుచి చెడకుండా ఏడాదంతా ఉంటాయ్!



వేసవి వచ్చిందంటే అందరి నోట ఒకే పేరు వినిపిస్తుంది.. అదే మామిడి పండ్లు. కానీ ఇవి ఏడాదంతా దొరకవు. ఒక్క వేసవి సీజన్‌లోనే మామిడి పండ్లు దొరుకుతాయి. మరో సమస్య ఏంటంటే.. వీటిని కొన్న తర్వాత పట్టుమని వారం రోజులు కూడా నిల్వ చేయలేం.. వెంటనే పాడైపోతాయి. కొన్నిసార్లు మార్కెట్ నుంచి చెట్టు నుంచి ఒకేసారి ఎక్కువ మామిడి పండ్లు తెచ్చుకుంటూ ఉంటాం. అటువంటి పరిస్థితిలో వాటిని సరిగ్గా నిల్వ చేయకపోతే కొన్ని రోజుల్లోనే అవి కుళ్ళిపోవడం ప్రారంభిస్తాయి. సరిగ్గా నిల్వ చేయకుంటే త్వరగా పాడైపోతాయి. దీంతో డబ్బును వృధా చేయడమే కాకుండా రుచి కూడా కోల్పోతాయి. అయితే మామిది కొనుగోలు చేసిన తర్వాత ఇంటికి తీసుకువచ్చాక ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి, వాటిని సరిగ్గా నిల్వ చేయడం చాలా ముఖ్యం. రుచి కోల్పోకుండా ఎక్కువ కాలం మామిడి పండ్లు నిల్వ ఉంచడానికి ఈ కింది చిట్కాలు పాటించండి..

పచ్చి, పండిన మామిడి పండ్లను విడిగా ఉంచాలిపచ్చి, పండిన మామిడి పండ్లను ఎప్పుడూ కలిపి నిల్వ చేయకూడదు. పండిన మామిడికాయలు విడుదల చేసే వాయువు వల్ల పచ్చి మామిడికాయలు కూడా త్వరగా పక్వానికి వస్తాయి. దీనివల్ల అవి త్వరగా చెడిపోతాయి. పచ్చి మామిడికాయలను విడివిడిగా, కాగితం లేదా వార్తాపత్రికలో చుట్టి నిల్వ చేయాలి.

పేపర్ లేదా కాటన్ వస్త్రంలో చుట్టాలిమామిడి పండ్లను నేరుగా ప్లాస్టిక్ సంచిలో నిల్వ చేయడం వల్ల అవి తేమగా మారుతాయి. దీంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. బదులుగా వాటిని వార్తాపత్రిక లేదా కాటన్ వస్త్రంలో చుట్టి పెట్టాలి. ఈ పద్ధతి మామిడి పండ్లను పొడిగా, తాజాగా ఉంచడానికి సహాయపడుతుంది. ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి కూడా.రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయొచ్చు

మామిడి పండ్లు పూర్తిగా పండిన తర్వాత, పాడైపోకుండా ఉండటానికి వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాలి. వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం వల్ల వాటి షెల్ఫ్ లైఫ్ 45 రోజుల వరకు పెరుగుతుంది. మామిడి పండ్లు ఎండిపోకుండా గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయాలి.

మామిడికాయ గుజ్జును తీసి నిల్వ చేయవచ్చుమీ దగ్గర చాలా పండిన మామిడి పండ్లు ఉంటే, వాటిని తర్వాత ఉపయోగించాలని అనుకుంటే, వాటి గుజ్జును తీసి ఫ్రీజర్‌లో నిల్వ చేయవచ్చు. లేదంటే మామిడి పండ్లను కోసి ముక్కలను డీప్ ఫ్రీజ్ చేయవచ్చు. ఇలా చేస్తే ఏడాది పొడవునా మామిడి రుచులు ఆస్వాధించవచ్చు. అయితే వీటిని గాలి చొరబడని కంటైనర్, జిప్ లాక్ బ్యాగ్ వంటి వాటిని ఉపయోగించాలి.

చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి మామిడి పండ్లను ఎక్కువ తేమ, వేడి ఉన్న ప్రదేశంలో ఉంచడం వల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. ఎల్లప్పుడూ సరైన వెంటిలేషన్ ఉన్న, ఉష్ణోగ్రత సాధారణంగా లేదా కొద్దిగా చల్లగా ఉండే ప్రదేశంలో మామిడి పండ్లను నిల్వ చేయడానికి ప్రయత్నించాలి.

# బంగారం కొనుగోలులో జాగ్రత్తలు మస్ట్.



భారతదేశంలో మొత్తం బంగారం డిమాండ్ 2024లో 802.8 టన్నులకు పెరిగింది. 2023లో 761 టన్నుల ఉంటే ఐదు శాతం పెరిగింది. బలమైన ఆభరణాల కొనుగోళ్లతో పాటు బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడి ఆసక్తి పెరుగుదల వల్ల ఈ స్థాయి కొనుగోళ్లు సాధ్యమయ్యాయి. అయితే చాలా మంది భారతీయులు సాంస్కృతిక బంగారం కొనుగోలును మంచి ఆర్థిక పెట్టుబడి అని భావిస్తారని నిపుణులు చెబుతున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో ముఖ్యంగా వివాహాలు, పండుగల చుట్టూ బంగారం ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే బంగారం విలువను కలిగి ఉన్నప్పటికీ అది ఇతర ఆస్తుల మాదిరిగా రాబడిని ఇవ్వదని నిపుణులు పేర్కొన్నారు. డివిడెండ్ చెల్లించే స్టాక్‌లు, అద్దె సంపాదించే ఆస్తి లేదా వడ్డీని ఉత్పత్తి చేసే బాండ్ల మాదిరిగా కాకుండా బంగారం లాకర్‌లో ఉంటుందని వివరిస్తున్నారు. ప్రజలు బంగారంలో తమ డబ్బులో 20–30 శాతం వెంటనే మేకింగ్ ఛార్జీల వల్ల నష్టపోతున్నారని పెద్దగా పట్టించుకోరని నిపుణులు చెబుతున్నారు. మీరు ఆభరణాలను పెట్టుబడిగా భావించి కొనుగోలు చేస్తుంటే మీరు నష్టంతో ప్రారంభిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నారు. అలాగే ద్రవ్యతతో పాటు భద్రత కూడా ప్రధాన సమస్యగా మారుతుందని చెబుతున్నారు. స్వచ్ఛత తనిఖీలు, డీలర్ కోతల కారణంగా భౌతిక బంగారాన్ని నగదుగా మార్చడం కష్టం కావచ్చని చెబుతున్నారు. కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గోల్డ్ ఈటీఎఫ్‌లు మంచి ఎంపికగా అని సూచిస్తున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు నిల్వ ఇబ్బందులతో పాటు ఛార్జీలు లేకుండా మీకు మంచి ధరను అందిస్తాయని సూచిస్తున్నారు. బంగారం అనేది మీ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావాలి కానీ మొత్తం ప్రణాళికలో భాగం కాకూడదని సూచిస్తున్నారు.

# ఇంగ్లాండ్?కు 14ఏళ్ల నాటి రోజులను గుర్తు చేస్తున్న టీంఇండియా..



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. బ్యాటింగ్ తర్వాత భారత పేసర్లు తమ అద్భుతమైన బౌలింగుతో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చేశారు. జస్ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ లో విశ్రాంతిని అందించినప్పటికీ అతని లేని లోటు ఏమాత్రం కనిపించకుండా భారత బౌలింగ్ విభాగం అద్భుతంగా రాణించింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో టీంఇండియా బౌలర్లు ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్‌ను దెబ్బతీశారు. ఆకాష్ దీప్ బౌలింగ్ ప్రారంభించి జాక్ క్రాలీ, ఒలీ పోప్లను వరుస బంతుల్లో అవుట్ చేసి ఇంగ్లాండ్‌కు షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత మూడో రోజు సిరాజ్ రంగంలోకి దిగి ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ను డకౌట్ చేసి భారత్ పట్టును మరింత బిగించాడు. ఈ ముగ్గురు కీలక బ్యాటర్లు డక్ అవుట్ కావడం ఇంగ్లాండ్‌కు పెద్ద ఎదురుదెబ్బ.ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ ఇలా పతనం కావడం చాలా అరుదు. వారి టాప్–6 బ్యాటర్లలో ముగ్గురు డకౌట్ అయ్యారు. ఇలా ఇంగ్లాండ్ గడ్డపై ఒక టెస్ట్ మ్యాచ్‌లో జరగడం 2010 తర్వాత ఇదే మొదటిసారి. చివరిసారిగా ఈ విధంగా పాకిస్తాన్ పై ఆడిన సమయంలో జరిగింది. ఇప్పుడు టీమిండియా కూడా ఆ అరుదైన రికార్డులో తన పేరును లిఖించుకుంది. ఇది ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ఎంతగా తడబడిందో తెలియజేస్తుంది.జస్ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా విశ్రాంతిని ఇవ్వడంతో చాలా మంది విమర్శకులు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. అయితే, మిగిలిన భారత పేస్ బౌలర్లు అద్భుతంగా రాణించి ఆ విమర్శలకు తమదైన శైలిలో సమాధానం చెప్పారు. ముఖ్యంగా ఆకాష్ దీప్, సిరాజ్ ఇంగ్లాండ్ బ్యాటర్లు ఏమాత్రం కుదురుకోకుండా దెబ్బతీశారు.వారి బౌలింగుతో ఇంగ్లండ్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు.ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో భారత్ ఇప్పటివరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ వేదికపై ఇంగ్లాండ్ జట్టే ఇప్పటి వరకు ఆధిపత్యం చెలాయించింది. అయితే, ప్రస్తుతం భారత్ వైపు మ్యాచ్ మొమెంటం బలంగా ఉంది. ఈ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం సాధించి, ఆ గెలుపు లేదన్న చరిత్రను తిరిగి రాయడానికి భారత్‌కు ఈ మ్యాచ్ ఓ సువర్ణావకాశం. ఇక్కడ గెలిస్తే సిరీస్ 1–1తో సమం అవుతుంది. దీంతో లార్డ్స్‌లో జరిగే చివరి టెస్ట్ సిరీస్ విజేతను నిర్ణయించేది అవుతుంది. ఈ క్రమంలోనే నేటి మ్యాచులో జేమీ స్మిత్, హ్యారీ బ్రూక్ అద్భుతమైన సెంచరీలు సాధించి ఇంగ్లాండ్‌కు కాస్త ఊరటనిచ్చారు. వీరిద్దరూ తమ జట్టును 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 263 పరుగులకు చేర్చారు. వీరి భాగస్వామ్యం ఇంగ్లాండ్‌పై ఒత్తిడిని గణనీయంగా తగ్గించింది. అయితే, ఇంగ్లాండ్ ఇంకా మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ కంటే 324 పరుగులు వెనుకబడి ఉంది. మ్యాచ్ ఇంకా భారత్ చేతుల్లోనే ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..